క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండికి చెందిన భీమానాయక్ సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ మంగళవారం ఉదయం భీమానాయక్ మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.5వేలు సాయం అందించారు. అలాగే మాజీ సర్పంచ్ తులసీరాంనాయక్ రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఉప సర్పంచ్ శారధ, నాయకులు హర్యానాయక్, గోపాల్, శ్రీను, చత్రు, శ్రీను, రాజా తదితరులు ఉన్నారు.

'క్యామ' పరామర్శ

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డిని భువనగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ పరామర్శించారు. నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలకృష్ణారెడ్డిని మంగళవారం క్యామ పరామర్శించి యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అండగా ఉంటామని భరోసా పలికారు. ఆయన వెంట జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్‌రెడ్డి ఉన్నారు.

పీసీసీ భువనగిరి సేవాదళ్ ఇన్‌చార్జిగా దాసు



ఇబ్రహీంపట్నం రూరల్: పీసీసీ సేవాదళ్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా మంకాల దాసును నియమించారు. ఈ మేరకు మంగళవారం సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్‌కి చెందిన మంకాల దాసు కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఆయన సేవలు గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ఇబ్రహీంపట్నం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి, సీనియర్ నేత మల్‌రెడ్డి రాంరెడ్డికి దాసు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

యువతి వివాహానికి చేయూత

అబ్దుల్లాపూర్‌మెట్: తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని పేద కుటుంబానికి చెందిన అనూషకు వివాహం నిశ్చయం కావడంతో పెద్దఅంబర్‌పేటకు చెందిన దండెం రాంరెడ్డి, మాధవి దంపతులు దండెం యాదమ్మ నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరఫున మంగళవారం పుస్తెమట్టెలు, పట్టువస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పండుగుల రాము, పండుగుల సత్యానారాయణ, పోషయ్య, సుమలత, స్థానికులు పాల్గొన్నారు.

అధిక ఫీజులపై చర్యలు తీసుకోండి

ఎంఈఓకు బీజేపీ నేతల వినతి



ఎంఈఓకు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

యాచారం: మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని.. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు మంగళవారం మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. అధిక ఫీజులు వసూల్ చేస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. వెంటనే తనిఖీలు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తా మని అన్నారు. నాయకులు కృష్ణ, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాగుపై అవగాహన

మంచాల: వ్యవసాయ పంటల సాగు విషయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు ఆధునిక పద్ధతిలో పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మంచాల మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. సాగులో రైతులను మరింత ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక పంటల సాగు విషయంపై ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తోందన్నారు. సాగు విషయంలో అనేకరకాల పద్ధతులు, ఎరువుల వినియోగం, విత్తనాల ఎంపిక, పంట నూర్పుడి వంటి అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు. రైతులకు ఇది చాలా ఉపయోగకరమైన కార్యక్రమని తెలిపారు. రైతులు ముందుకు వచ్చి పంటల సాగు విషయంలో పలు అంశాలు తెలుసుకోవాలన్నారు. సాగులో వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల వ్యవసాయాధికారి జ్యోతి శ్రీ, ఏఈఓలు సాయి సిరి, సరిత, రైతులు పాల్గొన్నారు.

బెల్టుషాపులపై చర్యలేవీ?

- నీటి ఎద్దడిని నివారించాలి, భూ సమస్యలు పరిష్కరించాలి
- చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు చేపట్టండి
- సర్వసభ్య సమావేశంలో సమస్యల ఏకరువు



సమస్యలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు

కడ్తాల్: మండల పరిధిలో విచ్చల విడిగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కర్కల్‌పహాడ్ ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీడీఓ సుజాత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభలో ఎంపీటీసీ సభ్యుడు లచ్చిరామ్ నాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా మాట్లాడుతూ.. మండల పరిధిలో కొందరు కిరాణా దుకాణాలు, హోటళ్లలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ ఎస్‌ఐ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. వెంటనే విచారణ జరిపి బెల్ట్‌షాపులు ఉన్నట్లు తేలితే కేసులు నమోదు చేస్తామన్నారు. మండల కేంద్రంలో స్త్రీశక్తి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా నేటికీ నిర్మాణ పనులు ప్రారంభించలేదని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, లచ్చిరామ్ నాయక్ సభ దృష్టికి తీసుకురాగా.. భవన నిర్మాణ పనులు చేపట్టవద్దని స్థానిక కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో గుత్తేదారు పనులు చేపట్టలేదని పీఆర్ ఏఈ పరమేశ్ సమాధానమిచ్చారు. మహిళా సంఘాలకు స్త్రీనిధి రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్ ప్రశ్నించగా అలాంటిది ఏమి లేదని ప్రస్తుతం ఆడిటింగ్ జరుగుతుందని త్వరలోనే రుణాలు అందే విధంగా చూస్తామని సీసీ రాములు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, లచ్చిరామ్‌నాయక్, నిర్మలాదేవి సభ దృష్టికి తీసుకురాగా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని.. పరిష్కారానికి త్వరలో చర్యలు తీసుకుంటున్నామని ఐసీడీఎస్ సీడీపీఓ రోజా తెలిపారు.

సమన్వయంతో పనిచేయండి

ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ మాట్లాడుతూ.. సభ్యులు లేవనెత్తిన సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా నీటిఎద్దడి రానివ్వొద్దని సూచించారు. ఎంఈఓ సర్దార్, ఏఓ శ్రీలత, మండల పశువైద్యాధికారి భానునాయక్, ఎంపీఓ మధుసూదనాచారి, వివిధ శాఖల ఏఈలు నరేందర్, పరమేశ్, తిరుపతయ్య, శ్రావ్య, డాక్టర్ కిరణ్ కుమార్, అటవీశాఖ అధికారి విజయ్‌భాస్కర్ రెడ్డి, ఏపీఓ లలిత, ఎంపీటీసీలు ఉమాపతి, మంజుల తదితరులు ఉన్నారు.

భూసమస్యలు పరిష్కరించండి

మండలంలో అనేక మంది రైతులకు సబంధించిన భూములు, రికార్డుల్లో నమోదు కాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయా సమస్యలపై దృష్టి సారించాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ కోరారు. చెరువులు, కుంటల కబ్జాలు, పూడికతీతకు సంబంధించి సమస్యలను పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోవడంలేదని ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా ఆరోపించారు. నార్లకుంటతండాలో నీటి సమస్య పరిష్కరించాలని వెంటనే తండా ప్రజల అవసరాల నిమిత్తం బోరు వేయాలని ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్ సభ దృష్టికి తెచ్చారు. చరికొండ గ్రామానికి చెందిన రైతులు డీడీలు కట్టినా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో విద్యుత్ శాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని.. దీంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని వెంటనే వారికి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ఎంపీటీసీ రాములుగౌడ్ డిమాండ్ చేశారు. అన్మాస్‌పల్లి గ్రామ నీటి అవసరాలకు బోర్ మోటారు ద్వారా నీటి సరఫరా చేయకుండా విద్యుత్‌శాఖ అధికారులు ఆంక్షలు విధించడం తగదని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ విద్యుత్ శాఖ అధికారికి సూచించారు. గ్రామాల్లో లోఓల్టేజీ సమస్యలు లేకుండా చూడాలని కోరారు. చరికొండ గ్రామ పంచాయతీలో ఈజీఎస్ ద్వారా చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు చేపట్టడంతో పాటు పొలాలను చదును చేసే పనులను కూడా ఈజీఎస్ ద్వార చేపట్టాలని ఎంపీటీసీ రాములుగౌడ్ కోరారు. అదేవిధంగా పల్లెచెలక తండాలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వాలని ఎంపీటీసీ రాములుగౌడ్ కోరారు. మండల కేంద్రంలో రూ.40 లక్షలతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ఏడాది గడిచినా నేటికీ ప్రారంభానికి నోచుకోలేదని.. వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి కోరగా.. సమస్యను గతంలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని త్వరలోనేప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంసీసీ మేనేజర్ రాధిక తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి కడ్తాల్ మండలం ఏర్పడి 8 సంవత్సరాలు కావస్తున్నా వాస్‌దేవ్‌పూర్, గోవిందాయిపల్లి, గోవిందాయిపల్లి తండా పంచాయతీలు పూర్వ మండలం ఆమనగల్లు పీహెచ్‌సీ పరిధిలోనే నేటికి కొనసాగుతున్నాయని వెంటనే కడ్తాల్ మండలంలోని మైసిగండి పీహెచ్‌సీ పరిధిలోకి ఆయా గ్రామాలను చేర్చాలని ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్ డిమాండ్ చేశారు.

హస్తం గూటికి 'బిలకంటి'

ఎమ్మెల్యే మల్‌రెడ్డి సమక్షంలో చేరిక



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి

యాచారం: బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, బీఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. తొర్రూర్‌లోని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి క్యాంపు ఆఫీసులోఁ.. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి సమక్షంలో చంద్రశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. చంద్రశేఖర్‌రెడ్డితో పాటు నందివనపర్తి పీఏసీఎస్ డైరెక్టర్ కంబాలపల్లి మల్లారెడ్డి, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు జోగిరెడ్డి, దాదాపు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి నగరంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. భువనగిరి ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ, మండల మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకుడు ప్రవీణ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి చేరికతో యాచారం మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు.

శ్రీ రామనవమి ఉత్సవాలు ప్రారంభం



ఆమనగల్లు: యజ్ఞం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామ పరిధిలోని అయ్యసాగర క్షేత్రంలో వెలసిన శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ రామనవమి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. అలాగే ఆమనగల్లు పట్టణంలోని అంగడిబజార్ హనుమాన్ దేవాలయంలో రామనవమి ఉత్సవాలను ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, కౌన్సిలర్ విజయ్‌కృష్ణ, మాజీ ఎంపీపీ తల్లోజు లలిత, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల కల్యాణం..

అబ్దుల్లాపూర్‌మెట్: మండలంలోని కవాడిపల్లిలో గలకోదండ రామచంద్రస్వామి దేవాలయం శ్రీరామ నవమి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు అయ్యింది. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. భద్రాది రాముడికి జరిగే కల్యాణం తరహాలోనే ఇక్కడ వేడుకలను నిర్వహిస్తుండటంతో వేలాదిగా భక్తులు తరలిరానున్నారు.

మైసిగండి రామాలయంలో..

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మంగళవారం రామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. బుధవారం మధ్యాహ్నం నిర్వహించనున్న కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ఈఓ స్నేహలత, ట్రస్టీ శిరోలీ, స్థానిక నాయకులు భాస్కర్‌నాయక్, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

మల్లురవిని గెలిపించుకుందాం

నాగర్‌కర్నూల్ నియోజవకర్గ ఎన్నికల కమిటీ కోఆర్డినేటర్ ఇందిరా శోభన్

కడ్తాల్: నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజవకర్గ ఎన్నికల కమిటీ కోఆర్డినేటర్ ఇందిరా శోభన్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తోందని.. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ పని అయిపోయిందని అన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండు పార్టీలు తోడుదొంగలన్నారు. బీఆర్‌ఎస్‌కు ఓటేస్తే.. బీజేపీకి వేసినట్లేనని పేర్కొన్నారు. కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ.. పేద ప్రజలను, సామాన్యులను అంధకారంలోకి నెట్టిందని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. కేంద్రంలో రెండు సార్లు బీజేపీకి ఓటువేసి మోసపోయామని, మరోసారి మోస పోవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, మల్లేశ్‌గౌడ్, రాంచందర్‌నాయక్, జహంగీర్‌అలీ, శంకర్, భానుకిరణ్ తదితరులు ఉన్నారు.

యువసంకల్ప్‌ను విజయవంతం చేద్దాం

బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ్



ప్రచారం నిర్వహిస్తున్న బీజేవైఎం నాయకులు

కడ్తాల్: కేంద్రంలోని ఎన్‌డీఏ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు చేపట్టిన 'నమో యువ సంకల్ప్'ను విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కాంటేకర్ భ భగీరథ్ పిలుపునిచ్చారు. నమో యువ సంకల్ప్‌ను పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి భగీరథ్ మాట్లాడారు. పార్టీని అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో నమో యువ సంకల్ప్ కార్యక్రమం చేపట్టారన్నారు. అనంతరం మండల కేంద్రంలోని వ్యాపారులను, ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలపై కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాన్యనాయక్, ప్రధాన కార్యదర్శి మహేశ్, వెంకటేశ్ నాయకులు సురేశ్, శివ, మధుసూదన్, సాయిప్రభు, అరుణ్, తరుణ్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వజ్రాయుధం

ఐకేపీ ఏపీఎం రవీందర్

ఇబ్రహీంపట్నం రూరల్: ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఇబ్రహీంపట్నం ఐకేపీ ఏపీఎం రవీందర్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎస్‌వీఈఈపీ (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకొని మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐకేపీ ఏపీఎం రవీందర్ మాట్లాడుతూ జ.. ఓటు వజ్రాయుధమన్నారు. పరిపాలించే సరైన నాయకుడిని ఎన్నుకోవడానికి ఇది ఉపయోపడుతుందని తెలిపారు. ఆలోచించి ఓటువేయాలన్నారు. మీరు వేసే ఓటుమీదే మీ ప్రాంతంలో ఐదేళ్ల పాలించే నాయకులను ఎన్నుకుంటార్నారు. యువ ఓటర్లు ఓటుహక్కు తప్పక వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నిర్మల, కార్యదర్శి మహేశ్వరి, కోశాధికారి స్వాతి, ఉపాధ్యక్షురాలు సరిత, రవీందర్, శ్రీనివాస్, సీబీఓ ఆడిటర్, సీసీలు నర్సింహ, కృష్ణ, చంద్రిక, ఆనంద్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నీటిఎద్దడి రానివ్వొద్దు

మండల ప్రత్యేకాధికారి సంజయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

యాచారం: ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ప్రజలకు నీటిఎద్దడి రాకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి ఎస్.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. యాచారం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వివిధ గ్రామాల ప్రత్యేకాధికారులతో ఆయన సమావేశమై మాట్లాడుతూ... నీటిఎద్దడిపై గ్రామాల ప్రత్యేకాధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. రోజురోజుకు ఎండల తీవ్రత పెరగడం, మిషన్ భగీరథ నీళ్లు కూడా తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. నీటి ట్యాంకుల శుభ్రతపై నిర్లక్ష్యం వద్దని అన్నారు. నీటి ఎద్దడిని వెంటనే గుర్తించి అవసరమైతే గ్రామాల సమీపాల్లోని వ్యవసాయ బోరుబావులను లీజ్‌కు తీసుకుని ప్రజలకు నీటి సరఫరా చేయాలని సూచించారు. ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ అయ్యప్ప, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రాజు, ప్రియాంక, గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జీపీల ద్వారా పరిష్కరించండి

మంచాల: గ్రామాల్లో తాగునీటి సమస్య రానివ్వొద్దని ఎంపీడీఓ బాలశంకర్, మండల ప్రత్యేకాధికారి శాంతిశ్రీ అన్నారు. మంగళవారం మంచాల మండల కార్యాలయంలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి సమస్యలు ఉంటే వెంటనే గ్రామ పంచాయతీ ద్వారా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలన్నారు. అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులు కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట ప్రసాద్, ఎంపీఓ తేజ్‌సింగ్, వివిధ గ్రామాలకు చెందిన ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ నేతల ఇంటింటి ప్రచారం

పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని వినతి



ఇబ్రహీంపట్నం రూరల్: బీజేపీ గ్యారంటీ కరపత్రాలను పంచుతున్న బీజేపీ నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని మంగళపల్లిలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికి మోదీ గ్యారెంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. మోదీ గ్యారెంటీ పథకాలతో ముద్రించిన కరపత్రాలను బీజేపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి అండగా ఉండాలని కోరారు. నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ను గెలిపించాలని కోరారు. ఆమనగల్లు మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్, కౌన్సిలర్ చెన్నకేశవులు, మంగళపల్లిలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల యువ మోర్చా అధ్యక్షుడు శ్రీను పాల్గొన్నారు.

భరత్‌ను గెలుపించుకుందాం

తలకొండపల్లి: నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోతుగంటి భరత్ ప్రసాద్‌ను గెలుపించుకుందామని బీజేవైఎం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అనిల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అనిల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకురాలు.. శాంతకుమారి, యాదయ్య, హరికాంత్, గణేష్, శ్రీకాంత్, కుమార్‌గౌడ్, శివ ప్రసాద్, శ్రీను, రాము, పాండు, రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

మాడ్గుల మండలంలో..

మాడ్గుల: మండల పరిధిలోని ఇర్విన్, నర్సంపల్లి గ్రామంలో బీజేపీ నేతలు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. నాగర్ కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, నాయకులు వెంకటయ్య, అశోక్, ద్రోణ తదితరులు పాల్గొన్నారు.

బూరను గెలిపించండి..

ఇబ్రహీంపట్నం రూరల్: భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని పోల్కంపల్లిలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ పార్టీ స్టిక్కర్లను డోర్‌టూ డోర్ అతికించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి బూరను గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకులు.. కొమ్మిడి జంగారెడ్డి, నర్సింహారెడ్డి, ధనంజీగౌడ్, కాటంరాజు గౌడ్, మహేష్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, చెరుకూరి బాల్‌రాజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.